క్లుప్తంగా

ఉపసర్పంచ్‌కు పలువురి పరామర్శ

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ తండ్రి చంద్రప్రకాష్ ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కర్మ సోమవారం నిర్వహించగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొట్టి వెంకటేశ్వరరావు, గోపాల్‌రావు తదితరులు పాల్గొని రమేష్, కుటుంబీకులను పరామర్శించారు. అలాగే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు కూడా చంద్రప్రకాశ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బీ.శౌరి, నాయకులు ఏనుగుల అర్జున్‌రావు, వెల్లంకి వెంకటేశ్వరావు, గద్దం రాజశేఖర్, అజ్మీరా సురేష్‌నాయక్, సాయి పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన సీఐ

జూలూరుపాడు: జూలూరుపాడు (కొత్తగూడెం రూరల్) పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇ.శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ సీసీఎస్ సీఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం సీఐగా విధులు నిర్వహించిన జె.వసంతకుమార్ బదిలీపై డీజీపీ కార్యాలయానికి వెళ్లారు.

పోడు భూములకు పట్టాలు ఎప్పుడిస్తారు?

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులెవరూ అందుబాటులో ఉండడడం లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం ఆ తర్వాత నిర్లక్ష్యంగా చేస్తోందని చెప్పారు. ఇకనైనా పట్టాలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, హరితహారం పేరిట చెబుతున్న లెక్కలకు, వాస్తవానికి తేడా ఉంటోందని విమర్శించారు. సమావేశంలో సాయి, వీరునాయక్, వంగా రవిశంకర్, బురికి నౌతన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

బీపీ ఆపరేటర్లు పంపిణీ



మాట్లాడుతున్న నేహాఅంబ్రిన్

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం యూపీహెచ్‌సీలో సోమవారం ఆరోగ్య కార్యకర్తలకు బీపీ ఆపరేటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ నేహాఅంబ్రిన్ మాట్లాడుతూ.. ఆరోగ్య కార్యకర్తల పరిధిలోని ఏరియాలలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే వారికి బీపీ చెకప్ చేసేందుకు బీపీ ఆపరేటర్ల అవసరం ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంటి వద్దనే వైద్య చికిత్సలు అందించేందుకు ఇటువంటి సదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఈఓ రాంప్రసాద్, హెచ్‌వీలు కరుణేశ్వరి, నిర్మల, ఏఎన్ఎంలు గంగాభవాని, సమ్మక్క, దివ్య, అనితశ్రీ, అనిత, విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు గంగ, సుశీల, దేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లాజిస్టిక్‌లో సంబురాలు

చుంచుపల్లి: ఆర్టీసీ కార్గో లాజిస్టిక్ మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కొత్తగూడెం బస్టాండ్‌లో సిబ్బంది సంబురాలు జరుపుకున్నారు. డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి సిబ్బందిని అభినందించారు. మాట్లాడుతూ... కార్గో సేవలు విజయవంతంగా కొనసాగడంలో సిబ్బంది కృషి ఎనలేనిదన్నారు. కస్టమర్లకు సేవలందించటమే తమ లక్ష్యమని చెప్పారు.

మాదిగలను వర్గీకరించాలి

టేకులపల్లి: మాదిగలను ఏబీసీడీగా వర్గీకరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మహాజన సోషలిస్టు పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంగూరి ఆనందరావు అన్నారు. ఈ నెల 27న పాల్వంచ మండల కేంద్రంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్లో జరగనున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీల ఆధ్వర్యంలో జిల్లా మహాసభ విజయవంతం కోరుతూ సోమవారం టేకులపల్లి మండలంలో గల ముత్యాలంపాడు, టేకులపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పోలపాంగు వెంకన్న, గుగ్గిళ్ల శంకర్, జనక సత్యం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వహణ కాంట్రాక్టర్లకు ఇవ్వొద్దు

ఇల్లెందు: మధ్యాహ్న భోజనాన్ని కాంట్రాక్టర్లకు కట్టబెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఐటీయూ ఆరోపించింది. ఈ మేరకు సోమవారం ఇల్లెందు ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేశారు. ఇప్పటి వరకు వంటన కార్మికులకు నెలల తరబడి బిల్లులు రాక ఆందోళన చెందుతున్న తరుణంలో మరోవైపు కాంట్రాక్టర్లకు అప్పగించే యత్నం చేయటం దారుణమన్నారు. సుల్తానా, కృష్ణ, యాదమ్మ, సరిత, మాధవి ఉన్నారు.

పర్యావరణ రక్షణకే హరితహారం

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో ఘనంగా హరితోత్సవం నిర్వహించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సెక్రటరీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను సందర్శించారు. వక్తలు మాట్లాడుతూ.. మానవ మనుగడకు జీవనాధారమైన మొక్కలను ప్రతిఒక్కరూ నాటి సంరక్షించాలన్నారు. అడవులను నరకడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ద్వారా అడవుల విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందురూరల్: డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే హరిప్రియ, ప్రజాప్రతినిధులు





పాల్వంచ: కరకవాగులో మొక్కలు నాటుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కేటీపీఎస్‌లో సీఈలు



పాల్వంచరూరల్: కిన్నెరసాని గురుకుల పాఠశాలలో మొక్క నాటుతున్న డీఎఫ్ఓ దామోదర్‌రెడ్డి



పెద్దమ్మతల్లి ఆలయం ఆవరణలో మొక్క నాటుతున్న చైర్మన్ మహిపతి రామలింగం



కిన్నెరసానిలో రూరల్ పోలీసు స్టేషన్‌లో మొక్క నాటుతున్న ఎస్ఐ శ్రీనివాసరావు



టేకులపల్లి: బోడు పంచాయతీలో...



టేకులపల్లి కేజీబీవీ పాఠశాలలో..



ఇల్లెందు: హరితోత్సవం సందర్భంగా మొక్కలు నాటుతున్న సింగరేణి జీఎం జాన్ ఆనంద్

ఉద్యమకారులను విస్మరించిన కేసీఆర్



మాట్లాడుతున్న నాయకులు

పాల్వంచ: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అవుతున్నా ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్ అన్నారు. సోమవారం ఉద్యమకారుల సంక్షేమ సంఘం, ఐక్య వేదిక ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో అమరవీరుల స్తూపం వద్ద 24గంటల సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నబీ ప్రారంభించారు. రషీద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఓ వైపు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోంది కానీ, ఉద్యమకారులకు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో భిక్షాటన, ఆమరణ దీక్షలు, పాదయాత్రల ద్వారా తమ సమస్యలను తెలియజేసినా అధికారుల్లో సైతం చలనం లేదన్నారు. తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, త్యాగాలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఉబ్బన శ్రీను, యాకన్న, ఐలయ్య, మంజూరు, ఎస్‌కే.గౌస్, పెద్దిబాబు, జయరాజు, బానోతు మోహన్, మాతంగి హరికృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు.

బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం

ఇల్లెందు: వచ్చే ఎన్నికల్లో ఇల్లెందులో బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) జెండా ఎగరటం ఖాయమని, బహుజన రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్ అన్నారు. సోమవారం ఇల్లెందులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ పాలన పట్ల ప్రజలు విసుగెత్తారని, ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయటంలో కేసీఆర్ విఫలమైనట్లు చెప్పారు. కార్యక్రమంలో దయాకరన్ మౌర్య, అభయేందర్, ఇర్పా రవికుమార్, బండి రమణి, సత్యనారాయణ, దామోదర్, బదావత్ ప్రతాప్, కాంతారావు, కృష్ణ, శ్రీనివాసరావు, శేషావతారం, నర్సింహారావు, గోపీనాథ్, రాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



సుజాతనగర్: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సుజాతనగర్: ప్రభుత్వం మున్నూరుకాపుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాపు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సుజాతనగర్‌లో తహసీల్ వరకు ప్రదర్శన చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వం బీసీలకు ప్రవేశపెట్టిన రూ.లక్ష రుణ పథకంలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వకపోవడం తగదన్నారు. మున్నూరుకాపు కార్పొరేషన్‌తో పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టల్ భవనాల నిర్మాణాల కోసం ఒక ఎకరం భూమి, రూ.2 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో కొరుబోయిన నాగేశ్వరరావు, చింతలపూడి రాజశేఖర్, కొండపల్లి జనార్దన్, పూరేటి కోటేశ్వరరావు, పెద్దమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి...

జూలూరుపాడు: మున్నూరు కాపు కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జూలూరుపాడులో మున్నూరుకాపులు భారీ ప్రదర్శనతో వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో రోకటి రంగారావు, ముత్తినేని రామయ్య, బొడ్డు కృష్ణయ్య, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, చౌడం నరసింహారావు, మల్లెల నాగేశ్వరరావు, పెంటికల వీరబాబు, మద్దిశెట్టి అప్పారావు, పాలెపు భద్రయ్య, తోట శ్రీను, ముళ్లపాటి వెంకటేశ్వర్లు, ఉసికల వెంకటేశ్వర్లు, వంశీ పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం

ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ 54వ పుట్టినరోజును సోమవారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ.. దేశానికి సేవ చేసిన కుటుంబం నుంచి వచ్చిన పోరాట యోధుడు రాహుల్ గాంధీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పాల్వంచ: ప్రభుత్వాస్పత్రిలో పండ్లు, బ్రెడ్ అందజేస్తున్న ఎడవల్లి కృష్ణ



ఇల్లెందు: కేక్ కట్ చేస్తున్న నాయకులు



టేకులపల్లిలో...

21న యోగా దినోత్సవం

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో ఈనెల 21న నిర్వహించనున్న యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్సీ) కట్టా బసవయ్య తెలిపారు. సోమవారం యోగా స్థలాన్ని ఆయన పర్యవేక్షించారు. డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాస్‌రావు, ఎస్ఈ రవి కుమార్, అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచరూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2023–2024 అడ్మిషన్లకు ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు జూలై 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ కోఆర్డినేటర్ పి.విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 7382929727 నంబరులో సంప్రదించాలని కోరారు.

కర్రీ పాయింట్లు బంద్

పాల్వంచ: ఇటీవల అన్నిరకాల నిత్యావసర, కూరగాయల ధరలు పెరిగిన నేపథ్యంలో కర్రీ పాయింట్లలో కూడా ధరలు పెంచాలని సోమవారం పట్టణంలోని అన్ని కర్రీ పాయింట్లు బంద్ పాటించాయి. కరోనా లాక్ డౌన్ తర్వాత మార్కెట్‌లో అన్ని వస్తువుల ధరలు పెరిగినా కర్రీ పాయింట్లలో ఒక కర్రీ ప్యాకెట్ కనీస ధర రూ.10, రూ.20 చొప్పున ఉండగా ఆ ధరను అదనంగా రూ.10 పెంచాలని పట్టణంలోని ఏడు కర్రీ పాయింట్ల నిర్వాహకులు మైక్ ద్వారా పట్టణంలో ధరకు పెరుగుదలకు గల కారణాలను ప్రచారం చేశారు. ధరల పెరుగుదలను ప్రజలు గుర్తించాలని కోరారు.

'పోడు'పోరాటాలు తప్పవు

సింగరేణి(కొత్తగూడెం): పోడు పట్టాల జారీ విషయంలో అధికార యంత్రాంగం కొర్రీలు పెట్టి పేద ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని, పోరాటాలు చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శేషగిరిభవన్‌లో పాల్వంచ మండలం, రేగుల గూడెం, చంద్రాలగూడెం, చిట్టి రామవరం గ్రామాలకు చెందిన పోడు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

న్యాయం చేయండి

టేకులపల్లి: వారసత్వంగా వచ్చి భూమిని గిరిజనేతరుడు పట్టా చేయించుకుని తమపైనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే టేకులపల్లి పోలీసులు ప్రతిరోజూ స్టేషన్‌కి తిప్పుతున్నారని ఆదివాసీ రైతులు తోలెం మల్లయ్య, ధనసరి ఎర్రమ్మ, అలెం లక్ష్మయ్య సోమవారం టేకులపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వాపోయారు. ఉన్నతాధికారులు విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు.

కేసు నమోదు

ఇల్లెందురూరల్: మసివాగులో అన్నదమ్ముల ఇళ్ల మధ్య చోటుచేసుకున్న సరిహద్దు వివాదం భౌతికదాడికి దారితీసింది. బాధితులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన బానోత్ శంకర్, భార్య, కుమారుడు తమ ఇంటి ఆవరణలో లోతట్టు ప్రాంతాన్ని మొరంతో చదును చేస్తున్నారు. ఇదేసమయంలో మట్టి, రాళ్లు తమ ఇంటి ఆవరణలో పడుతున్నాయని సోదరుడైన బానోత్ చిన్న, అతని భార్య, కుమారులు దాడి చేసినట్లు బాధితుడు శంకర్ సోమవారం రాత్రి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పేదల గుడిసెలకు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న వీరయ్య

సింగరేణి(కొత్తగూడెం): జిల్లాలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు, ఇళ్లు మంజూరు చేయాలని, పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం రైల్వేస్టేషన్ వద్ద ఏజే రమేష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం పేదవాళ్లకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు అక్కడక్కడ కొందరికి మాత్రమే ఇళ్లు ఇస్తోందని పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పి.ఆశయ్య, ఆర్.వెంకట్రాములు, స్కైలాబ్, కోట రమేష్, జగదీష్, వేముల ఆనంద్, కాసాని ఐలయ్య, అన్నవరపు కనకయ్య, మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే నిరుద్యోగ సమస్య

ఇల్లెందు: దేశంలో అటు మోదీ సర్కార్, రాష్ట్రంలో ఇటు కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తోందని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్ అన్నారు. సోమవారం ఇల్లెందు ఇఫ్టూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జూలై 4,5 తేదీల్లో ఇల్లెందులో పీవైఎల్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందన్నారు. ప్రభుత్వాలు యువత శక్తి నిర్వీర్యం అయ్యేలా మత్తుకు, మద్యానికి బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి అశాస్త్రీయ విధానాలకు వ్యతిరేకంగా పీవైఎల్ ఉద్యమిస్తుందన్నారు. కోలా లక్ష్మీనారాయణ, చింతా నర్సింహారావు, రాజా, జోగ కృష్ణ, భూక్యా కృష్ణ, మంగ్యా, శేఖర్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేస్తూ లక్ష్యాల సాధన



జీఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న శాలేమురాజు

సింగరేణి(కొత్తగూడెం): ఉద్యోగులు, కార్మికులు అంతా కలిసికట్టుగా పనిచేస్తే లక్ష్యాల సాధన సులువవుతుందని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేమురాజు అన్నారు. నూతన జీఎంగా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. మాట్లాడుతూ.. అందరం కలిసికట్టుగా పనిచేసి ఉత్పత్తి, రవాణాలో ఏరియాను అగ్రస్థానంలో నిలపాచ్చని తెలిపారు.

వృత్తి, ఆరోగ్యపరమైన సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అంతేతప్ప నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వీకే–7 ఓసీ అనుమతులు, జీకే ఓసీ కార్మికుల సర్దుబాటుకు కృషి చేస్తానని తెలిపారు. కాగా, జీఎంగా బాధ్యతలు స్వీకరించిన శాలేమురాజుకు ఎస్ఓటూ జీఎం కోటిరెడ్డి, జీకే ఓసీ పీఓ శ్రీరమేష్‌తో పాటు నాయకులు కాపు కృష్ణ తదితరులు స్వాగతం పలికారు.

బాధ్యతలు స్వీకరించిన ఏరియా జీఎం



జాన్ ఆనంద్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్‌గా జాన్ ఆనంద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం జీఎం కార్యాలయం ఉద్యోగులు, వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, రక్షణ అధికారి పంజాల శ్రీనివాస్, గిరిధర్‌రావు, జీవీ మోహన్‌రావు, బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, క్రిష్టఫర్, బాలాజీనాయుడు, సుధాకర్, యూసఫ్, మహేశ్వర్, డా. మల్లారెడ్డి, శ్రీహరి, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

జూలూరుపాడు: రైతుల పాత రుణాలను రద్దు చేసి, కొత్త రుణాలు ఇవ్వాలని రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మాట్లాడుతూ.. రైతు దేశానికి వెన్నెముక అంటూ.. రైతు లేనిదే రాజ్యం లేదంటూ ఎన్నికల ముందు మాట్లాడే ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దాలను అమలు చేయకుండా నీరుగారుస్తున్నారని విమర్శించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శారదకు అందజేశారు. కార్యక్రమంలో లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, కంగాల వెంకటేశ్వర్లు, బానోత్ ధన్వంతరావు, కల్తి శేఖర్ పాల్గొన్నారు.

తక్షణమే రుణమాఫీ చేయాలి

సుజాతనగర్: రూ.లక్షలోపు రైతుల రుణాలను తక్షణమే చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ సునీల్‌రెడ్డికి రైతు సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ.. రూ.లక్ష లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి ఏళ్లు గడుస్తున్నా అమలు కాలేదని ఆరోపించారు. కున్సోత్ ధర్మ, ఉడుగుల శ్రీకాంత్, పుల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కులు హరిస్తే ఊరుకోం..



మాట్లాడుతున్న నాయకులు

టేకులపల్లి: ఏజెన్సీలో ఆదివాసీల హక్కులు హరించడానికి ప్రయత్నిస్తే ఆదివాసీ సమాజం చూస్తూ ఊరుకోదని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, పొలిటికల్, ఆదివాసీ సంఘాల జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, పలువురు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం మొక్కంపాడు గ్రామస్తులతో కలిసి టేకులపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టేకులపల్లి ఏజెన్సీలో 1/70, పంచాయతీ ఎక్స్‌టెన్షన్ షెడ్యూల్డ్ ఏరియా (పెసా) చట్టం అమలులో ఉందని, స్వాతంత్ర్యం రాకముందు నైజాం పరిపాలన ఇక్కడ కొనసాగిందని, ఆ సమయంలో షెడ్యూల్డ్ గ్రామాలుగా కొన్నింటిని ప్రకటించారని అందులో 100 సంవత్సరాల కంటే ముందు ఏర్పడిన షెడ్యూల్డ్ గ్రామాల్లో మొక్కంపాడు ఒకటన్నారు. ఉద్యోగ నియామకాల్లో, ఇతర అంశాల్లో ఏజెన్సీ సర్టిఫికెట్ పొందాలంటే షెడ్యూల్డ్ గ్రామాన్ని పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 1950 జనవరి 26కి ముందు ఏర్పడిన వాటినే షెడ్యూల్డ్ గ్రామాలుగా గుర్తించడం జరుగుతుందని చెప్పారు. 1976లో లంబాడీలను ఎస్టీ జాబితాలో కలపడం జరిగిందని, 1/70 వారికి వర్తించదని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే మొక్కంపాడు పంచాయతీలో ఆదివాసీలు నివసిస్తున్న గుంపు మాత్రమే షెడ్యూల్డ్ గ్రామమని, మొక్కంపాడుతండా షెడ్యూల్డ్ గ్రామం కాదని పేర్కొన్నారు. జనాభా, ఓటర్లు , వార్డు సభ్యులు తక్కువగా ఉన్నారనే నెపంతో మొక్కంపాడు జీపీ కార్యాలయాన్ని తండాకు తీసుకెళ్లాలనే ప్రయత్నం నిబంధనలకు వ్యతిరేకం అన్నారు. ఈ విషయంలో సమస్యను పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే, ఎంపీపీ తండావాసులకు మద్దతు ఇస్తూ ఆదివాసీ, లంబాడీల మధ్య ఘర్షణకు ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు. సమావేశంలో మొక్కంపాడు వార్డు సభ్యులు చింత భద్రయ్య, బిజ్జ జయసుధ, కుంజా రాఘవుల పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

వాగుపై బ్రిడ్జి నిర్మించరూ..

టేకులపల్లి మండలం ప్రెగళ్లపాడు పంచాయతీ తూర్పుగూడెం నుంచి స్టేషన్ బేతంపూడి వెళ్లే మార్గంలో వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో వాగు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోతాయి. తూర్పుగూడెంకు చెందిన రైతుల వ్యవసాయ భూములు ఎక్కువగా వాగుకు ఇటువైపే ఉన్నాయి. ఎమ్మెల్యే చొరవతో తూర్పుగూడెం నుంచి వాగు సమీపం వరకు బీటీ రోడ్డు వేశారు. బ్రిడ్జి కూడా నిర్మించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. - టేకులపల్లి



ప్రశ్నించాల్సిన అధికారి : కోట వీరబాబు, ఎంపీడీఓ, టేకులపల్లి
సెల్ నెంబర్: 92814 79238